# శ్రీషిర్డీ సాయినాథ దండకం

## సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019



శ్రీ షిర్డీ సాయినాథ దండకం

# సర్వం శ్రీసాయి

# శ్రీషిర్డీ సాయినాథ దండకం

శ్రీ షిర్డీ సాయిదేవా ! శ్రీ సాయిబాబా! దయాసాంద్ర! త్రిమూర్త్యాత్మకా !

శ్రీ దత్త, శివ, రామకృష్ణ, మారుత్యాది దివ్యావతార స్వరూప!

ఈ ధరిత్రిన్ భక్తులన్ రక్షింప లీలతో దేహమున్ దాల్చి, నీ పూజలన్, నీ సేవలన్, నీనామ సంకీర్తలన్ జేయు భక్తాళికిన్, భక్తియున్, భుక్తియున్, ముక్తియున్ గూర్చి యాపత్తులన్ బాపి, యోగంబు క్షేమంబు జేకూర్చి రక్షించు దివ్య స్వభావా! నమస్కారమర్పింతు , లోకంబులో జాతి భేదాలు గల్పించుకొన్నట్టివేగాని సత్యంబుగా లేవు లేవంచు భక్తాళికిన్ విశ్వప్రేమంబు జాటు చందంబునన్ పత్రి గ్రామంబులో విప్ర గేహంబులో జన్మమున్ గాంచి బాలుండవై యుండ, నీ తల్లితండ్రుల్ ఫకీరొక్కనిన్ గాంచి నిన్నిచ్చివేయంగ అయిదేడు లా సాధు పోష్యంబులోనుండి యా పిమ్మట వెంకుసా పేరుతో నొప్పు నా దేశ ముఖ్యుండు గోపాలరాయుండు నిన్ చెంతకు జేర్చి సద్బోధనల్ జేసి జ్ఞానోపదేశంబు గావించి, నిన్నంపి వేయంగ నీ సంగతులీదేశమందెవ్వరున్ గాంచకుండ సంచారమున్ జేసి యష్టా దశాబ్దంబులున్ బ్రాయమొప్పారగా పూర్వపుణ్యంబు పక్వంబుగా నొప్పు గోదావరి తీర ప్రాతంబులోనున్న షిరిడీ యను గ్రామంబునన్ జొచ్చి యచ్చోటనున్నట్టి యావేపవృక్షంబు క్రిందన్

మహా ప్రీతితోనిల్చి, నీవచటన్ క్రిందకూర్చున్న, యా కొమ్మకున్ చాలా మాధుర్య యుక్తంబులౌ యాకులం గూర్చి, యా చెంతనున్ పాడుబట్టట్టిచోటన్ మసీదొక్కటిన్ గాంచి, యచ్చోటనే సుస్థిరం బై, నివాసంబుజేయంగ కాంక్షించి

యద్దానికిన్ ద్వారకామాయి నామంబు గల్పించి, నీ చెంతకున్ కర్మశేవంబుతో జేరు నాశక్యంబైనా? యాకాశభాగంబునన్ పక్షి బృందంబు పైపైకి తాబోవునేగాని యంతంబు మంగాచగానోపునే! యట్లు నీ దివ్యమౌ వైభవంబులెల్ల నెన్నంగ నేరీతి వీలౌను? ప్రాపంచికార్థంబులన్ గోరునవ్వారికింగొప్ప ఉద్యోగముల్, ద్రవ్యలాభంబులున్, సత్సంతానమున్, జేకూర్చుచున్,

కొందరిన్ సర్వలోకాధినాథుండు సర్వేశ్వరుడైన యా దేవునిపై భక్తి భావంబు సూచింపుచున్, కొందరిన్ ముక్తిమార్గంబు కాంక్షించు మర్త్యావళికిన్ జేరి దృశ్యంబు నిశ్యంబు జీవేశ్వరుల్ వేరు గారంచు నాత్మానుసంధానుభావంబు బోధించుచున్, కొందరున్ బ్రోచి పంచప్రదేశంబులన్ దెచ్చుకొన్నట్టి భిక్షాన్నమున్ దినుచు, రోజంతయు పుష్కలంబైనట్టి ద్రవ్యంబుతోడన్ మహావైభవోపేతుడై యుండి, సాయంత్రమౌవేళకున్, సర్వమున్, సాధులోకాళికిన్ ఖర్చు గావించి పూర్వంబురీతిన్ ఫకీరై మదిన్ భేదభావంబు లేకుండగా నందరిన్ జేర్చి, నీ పైన భారంబు సర్వంబునున్ వైచి సద్గురుడంచు నినే సదా నమ్మి సేవించు జీవాళి కార్యంబులెల్లన్ సానుకూలంబుగా దీర్చుచున్ కొంగుబంగారమై వారి రక్షించి సద్భక్త చింతామణీ! నేడు నీ దివ్య పాదాబ్జముల్ గాక, గత్యంతరంబేమీ లేదంచు, నీవే శరణ్యంబంచు నీ చెంతకున్ జేరు మమ్మెల్లరున్ కాపాడుతూ

దీనబంధూ,

మహాదేవ! దయాసింధు!

శ్రీ సాయినాథా! నమస్తే నమస్తే నమహా!